




# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

సోమవారం | 2 | అక్టోబర్ | 2023 | పేజీలు : 9


- వాళ్ల గ్యారెంటీలనెవరు నమ్ముతారు..?
- అరవై ఏళ్లలో జరగని అభివృద్ధి ఐదేళ్లలో చేశాం
- కెసిఆర్ అంటే నమ్మకం.. మోడీ అంటే అమ్మకం
- కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వం
- రాష్ట్రంలో మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే
- మంత్రి కెటిఆర్



# కాంగ్రెస్ పార్టీకి వారంటీ అయిపోయింది

మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 1 (మనం న్యూస్): 130 ఏళ్ల కాంగ్రెస్ పార్టీకి వారంటీ అయిపోయింది.. వారంటీ లేని ఆ పార్టీ గ్యారెంటీలు ఎలా ఇస్తుంది.. వాటినెవరు నమ్ముతారు.. అరవై ఏళ్లు పాలించిన కాంగ్రెస్ చేయని అభివృద్ధిని, అమలు చేయలేని సంక్షేమ పథకాలను తాము ఐదేళ్లలో చేసి చూపించాం.. అరవై ఏళ్ల కాలంలో అన్ని ప్రాంతాలను శూన్యంలోకి నెట్టేసిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ గ్యారెంటీలు అంటూ ముందుకు వస్తోంది... వారి మాటలు విని ఓటు వేశారో.. రైతు బంధుకు రాం రాం పలికినట్లే.. దళిత బంధుకు జై భీమ్ అన్నట్లేనని ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు వ్యాఖ్యానించారు. ఆదివారం చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని మందమర్రి, కేతనపల్లి ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు వచ్చిన కెటిఆర్‌కు స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, కలెక్టర్ బదావత్ సంతోష్‌లు హెలిపాడ్ వద్ద పుష్పగుచ్ఛాలందించి ఘన స్వాగతం పలికారు. మొదటగా మందమర్రి మండలంలో పర్యటించిన కేటీఆర్ పెద్దపెల్లి ఎంపి వెంకటేష్ నేత, మంచిర్యాల్ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్ రావు, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సండ్రోన్ పల్లి లో ఐదు వందల కోట్లతో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. అలాగే మందమర్రిలోని షిర్కే కాలనీలో కోటి రూపాయలతో కేసీఆర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ భవనం, సమ్మక్క సారక్క మహిళ భవనం, బతుకమ్మ ప్రాంగణం, 560 డబుల్ బెడ్ రూమ్ గృహాలు, సెంట్రల్ లైటింగ్, అర్బన్ మిషన్ భగీరథ, ఓవర్ టాంక్ లను ప్రారంభించారు. అనంతరం రోడ్ షో ద్వారా మందమర్రి మిగతా 2లో..

### యాదవ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి

# కాల్వ నర్సయ్య యాదవ్



## మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 1 (మనం న్యూస్): యాదవ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి కాల్వ నర్సయ్య యాదవ్ అని, ఆయన ఆశయాలను నెరవేర్చాలని బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన యాదవ సంఘం నాయకులు దివంగత కాల్వ నర్సయ్య యాదవ్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాట ఇస్తే తప్పని కులం యాదవ కులమని, పేదల సంక్షేమం కోసం చివరి వరకు పని చేసిన వ్యక్తి నర్సయ్య యాదవ్ అని కొనియాడారు. బొమ్మకల్ మిగతా 2లో..

# చందర్‌ను గెలిపిస్తే రామగుండంను దత్తత తీసుకుంటా: మంత్రి కెటిఆర్



# కాంగ్రెస్ పార్టీకి వారంటీ అయిపోయింది

మొదటి పేజీ తరువాయి..

మార్కెట్ సెంటర్, రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ జాతీయ పార్టీలు అయినా బిజెపి, కాంగ్రెస్‌ల పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. మోడీ అంటే మొండి, తొండి అని, ఆయన ఆదానికి అమ్ముడుపోయి, సిరుల మాగాణి సింగరేణిని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా కేసీఆర్ అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నారని కెసిఆర్ అంటే నమ్మకమని, మోడీ అంటే అమ్మకమని విమర్శించారు. ఆర్మీ సైనికుల మాదిరిగానే సింగరేణి కార్మికులకు కూడా ఇన్కమ్ టాక్స్ ఉపసంహరించాలని తాము కోరినా మోడీ పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీములకు వారంటీలు లేవన్నారు. బిఆర్ఎస్ అంటే స్కీములు, కాంగ్రెస్ అంటే స్కామ్‌లు అని ఎద్దేవా చేశారు. కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ ఎంపీలను గెలిపించుకొని రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధివైపు దూసుకుపోవాలని ఆయన అన్నారు. గత పాలకులు సింగరేణి ప్రాంతాన్ని పట్టించుకున్న దాఖలాలు లేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సింగరేణిలో 76 జీవో ద్వారా ఇళ్ల పట్టాలు ఇచ్చిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానిదేనన్నారు. సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బోనస్ లు వెయ్యి కోట్లు ఇచ్చి సింగరేణిని లాభాల బాటలో నడిపిస్తున్నామని తెలిపారు. పాలకవర్గం లేని మందమర్రి మున్సిపాలిటీకి 25 కోట్ల అదనపు నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో యాభై కోట్లతో కేసీఆర్ అర్బన్ ఎకో పార్క్ ప్లానింగ్ నడుస్తుందని, రాబోయే రోజులలో 1658 కోట్లతో




చెన్నూరు ఎత్తిపోతల పథకం ప్రారంభించనున్నట్లు తెలిపారు. త్వరలో చెన్నూర్ ను రెవిన్యూ డివిజన్ గా ప్రకటిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే సంవత్సరానికి ఒక ముఖ్యమంత్రి మారతాడని రైతుబంధు కు రామ్ రామ్ చెప్పి దళిత బందుకు జై భీమ్ అంటారని ఆయన ఎద్దేవా చేశారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో ప్రజలు గులాబీ పార్టీకి హ్యాట్రిక్ విజయం కట్ట పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాల్క సుమన్ ప్రభుత్వ విప్పుగా ఉంటేనే సిరిసిల్ల, సిద్దిపేటకు దీటుగా అభివృద్ధి చేశారంటే ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో మంత్రి అయితే మందమర్రి రూపురేఖలే మారిపోతాయని, ఇలాంటి నాయకున్ని లక్ష మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన అభ్యర్థించారు. చెన్నూరు ప్రజలు కాంగ్రెస్, బిజెపి బూటకపు మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజా సంక్షేమం వైపు నడుస్తున్న బిఆర్ఎస్ కు పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.



## సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీకి నూతన శోభ

### మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత

సుల్తానాబాద్,అక్టోబర్ 01 మనం న్యూస్ : సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీలకు నూతన శోభ సంతరించుకుంటుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత అన్నారు.ఆదివారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని స్వప్నకాలనీలో 6 లక్షల రూపాయలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్యం సునీత మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో ప్రతికాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపడుతూ మున్సిపాలిటీ సుందరి కారణంగా తీర్చిదిద్దేందుకు పాలగా వర్గంతో కలిసి పనిచేస్తున్నామని పెద్దపల్లి శాసనసభ్యులు దాసరి మనోహర్‌రెడ్డి మున్సిపల్ కు కోట్లాది రూపాయలను కేటాయించి రహదారుల నిర్మాణానికి కృషి చేస్తున్నారని రానున్న రోజులలో పూర్తి స్థాయిలో పట్టణాన్ని సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టి అందంగా మలిచేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ టి.మల్లికార్జున్,స్థానిక కౌన్సిలర్ దున్నపోతుల రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు ముత్యం రమేష్,స్థానికులు పురుషోత్తం రావులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులచే

# ఓటర్లకు ఓటింగ్‌పై అవగాహన

### ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్



సుల్తానాబాద్,అక్టోబర్ 01,మనం న్యూస్ : సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టరల్ పార్టిసిపేషన్-ఫ్యూచర్ అండ్ యంగ్ ఓటర్స్ కార్యక్రమంలో భాగంగా గర్రెపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్లకార్డ్‌లు,ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్,వివి పాట్ నమూనాలతో నిరక్షరాస్యులకు వృద్ధులకు,ఫ్యూచర్ ఓటర్స్,యంగ్ ఓటర్స్‌కు ఓటు వేసే విధానం,ఓటు ప్రాముఖ్యత గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ మాట్లాడుతూ స్వీప్ ఫ్యూచర్ ఓటర్స్,యంగ్ ఓటర్స్ కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థులతో ఎలక్టరల్ లీటరరీ క్లబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ క్లబ్ ద్వారా పాఠశాలలో ఫ్యూచర్,యంగ్ ఓటర్స్‌కి ఓటింగ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మండల స్థాయిలో వివిధ కార్యక్రమాలలో విద్యార్థులు చరుకుగా పాల్గొన్నారని తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేసారు. ఈ అవగాహన కార్యక్రమం లో సంబంధిత సోషల్ అధ్యాపకులు టి.శ్రీనివాస్,ఫర్హీన్ అఫ్సర్,ఎమ్ కుమారస్వామి,పూర్ణచందర్‌లు పాల్గొన్నారు.




## యాదవ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి కాల్వ నర్సయ్య యాదవ్

మొదటి పేజీ తరువాయి..

గ్రామంలో యాదవ సంఘానికి గతంలోనే స్థలం కేటాయించి ఇప్పటికే 15 లక్షలు కేటాయించడం జరిగిందని, వాటితో పాటు మరో 10 లక్షలు అదనంగా కేటాయిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో అభివృద్ధి పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. యాదవుల ఆరాధ్య దైవం అయిన శ్రీ కృష్ణుడి దేవస్థానం నిర్మాణం ఇస్కాన్ వారిచే నగరంలో 20 కోట్ల రూపాయలతో నిర్మించనున్నమని అందుకుగాను 3 ఎకరాల స్థలాన్ని ఇప్పటికే కేటాయించడం జరిగిందని అన్నారు. సమైక్య పాలనలో కులవృత్తుల పట్ల వివక్ష చూపి కులవృత్తుల ధ్వంసం చేశారని, కానీ స్వయంపాలన లో కుల వృత్తులను కాపాడే దిశగా కెసిఆర్ చేయూత అందిస్తున్నారన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన




చిగురుమామిడి, అక్టోబర్ 1 (మనం న్యూస్): మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో చిగురుమామిడి గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో ఎలైట్ కిడ్నీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ల బృందంచే ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులున్న వారిని గుర్తించి సంబంధిత డాక్టర్లను సంప్రదించాలని సలహా ఇచ్చారు. ఈ వైద్య శిబిరానికి ప్రజల నుండి భారీ స్పందన వచ్చింది. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ పి.శివకుమార్, డాక్టర్ నిరోషా, కె.మహేష్, అమరేందర్, శివ, తిరుపతి, కల్పన, స్వామి, శైలజ, డాక్టర్ ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాడికల్ శివాలయంలో మహిళ దారుణ హత్య



శంకరపట్నం, అక్టోబర్ 1 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామ శివాలయంలో ఓ మహిళ ఆదివారం దారుణ హత్యకు గురైంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన గుండారపు ప్రమీల అనే మహిళ తండ్రి కొమురయ్య అనారోగ్యానికి గురవడంతో పరామర్శించేందుకు మూడు రోజుల క్రితం అర్కండ్ల గ్రామానికి వచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం ఉదయం ఆమె హత్యకు గురై కనిపించింది. మృతురాలిపై గుర్తు తెలియని వ్యక్తులు కత్తిపోట్ల కారణంగా మరణించింది. కాగా ఆదివారం ఉదయం అర్కండ్ల నుండి తన తండ్రి కొమురయ్యను తీసుకొని మృతురాలు మొలంగూర్ కు చేరుకుంది. మొలంగూర్ క్రాస్ రోడ్డు వద్ద వారిని ఆటోలో తీసుకువచ్చిన వ్యక్తి ప్రమీల మెడలో ఉన్న బంగారం కోసమే, హత్య చేసినట్లు గ్రామంలో చర్చ జరుగుతోంది. సమాచారం తెలుసుకున్న కేశవపట్నం ఎఎస్ఐ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి, హోంగార్డు రవి ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు.

## స్వచ్ఛతాహీ సేవా' స్వచ్ఛంగా ఉంచడమే సేవలో ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొనాలి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ ఎరవెల్లి

మంచిర్యాల, అక్టోబర్ 1 (మనం న్యూస్): దేశ వ్యాప్తంగా బిజెపి ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మంచిర్యాల పట్టణంలోని ఆర్‌బిహెచ్‌వి మైదానంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఇతర నాయకులతో శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ప్రజలందరూ ఈ 'స్వచ్ఛతాహీ సేవా' కార్యక్రమంలో పాల్గొని దేశం స్వఛ్ఛ భారత్ గా మార్చడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వంగపల్లి వెంకటేశ్వర రావు, పెద్దపల్లి పురుషోత్తం, రజినిశ్ జైన్ మున్న రాజ సిసోడియా, పురుషోత్తం జాజు, తుల ఆంజనేయులు, రేకందర్ వాణి, ఆకుల అశోక్ వర్ధన్, మాసు రజినీ, జోగుల శ్రీదేవి, బొద్దున మల్లేష్, బండి మల్లికార్జున్, రంగ శ్రీశైలం, బొడ్డు రఘునందన్, గాజుల ప్రభాకర్, రాజబాబు, చిప్పరీ రాజ మల్లయ్య, దేవేందర్, అమిరిషెట్టి రాజు, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐఎం కవ్వింపు చర్యలపై భగ్గుమన్న బిజెపి శ్రేణులు

### జిల్లా వ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు

### బిజెవైఎం ఆధ్వర్యంలో ఎంఐఎం దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్, అక్టోబర్ 1 (మనం న్యూస్)ః కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ కార్యాలయం వద్ద ఎంఐఎం మూకలు కవ్వింపు చర్యలకు పాల్పడడంపై బిజెపి శ్రేణులు భగ్గుమన్నాయి. ఈ సందర్భంగా ఆదివారం కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో బిజెపి, బిజెవైఎం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ ఆధ్వర్యంలో ఎం ఐ ఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. కరీంనగర్ బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దుబాలశ్రీనివాస్ ఆధ్వర్యంలో కరీంనగర్ జోన్ బిజెపి శ్రేణులతో కలిసి తెలంగాణ చౌక్ లో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. కరీంనగర్ లోని పలు ప్రాంతాల్లో జరిగిన ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్న బిజెపి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ బోయిన్‌పల్లి ప్రవీణ్ రావు ఎంఐఎం, బిఆర్ఎస్‌ల అరాచకాల తీరుపై మండిపడ్డారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన నిరసన, ఆందోళన కార్యక్రమాలనుద్దేశించి బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మజ్లీస్ అరాచకాలు, రెచ్చగొట్టే కార్యక్రమాలలో బిఆర్ఎస్ హస్తం ఉందని ఆరోపించారు. నిజాం ఆలోచన విధానాలతో రాజ్యమేలుతున్న నయా నిజాం కేసీఆర్ అండదండలతో రాబోయే ఎన్నికల కోసం మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కార్యక్రమాలు చేస్తున్నారని, కరీంనగర్ లో ఎంఐఎం అరాచకాలు మంత్రి గంగుల కమలాకర్ కనుసనల్లోనే జరిగినట్లు అర్థమవుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎంఐఎం ఇలాగే గొడవలు సృష్టించి గంగుల కమలాకర్ కు మైనార్టీ ఓట్లతో లబ్ధి చేకూరిన తీరును ప్రజలంతా గమనించాలన్నారు. ఎన్నికల్లో విజయం తర్వాత ఎంఐఎం జెండాతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, రాళ్లు రువ్విన ఘటన ఇంకా ఎవరు మర్చిపోలేదన్నారు. మంత్రి గంగుల కమలాకర్ గత కొద్ది రోజుల క్రితం ఎంఐఎం పార్టీ అధినేత ఓవైసీ తో కరీంనగర్ ఎంఐఎం నేతలతో సమావేశమై ఏం చర్చలు జరిపారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కుమార్ ఇంటిపై , కార్యాలయం పై



దాడులకు రూపకల్పన కోసం ఏమైనా చర్చలు జరిపారా అన్న అనుమానం ఉందన్నారు. శుక్రవారం మిలాద్ ఉన్ నబి సందర్భంగా ఎంఐ ఎం నేతలు ఏర్పాటు చేసిన ర్యాలీని మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారని , అనంతరం ర్యాలీ రూటును బండి సంజయ్ ఇంటి వద్దకు మళ్లించి , కవ్వింపు చర్యలు, అలజడులు సృష్టించే ప్రయత్నం చేశారన్నారు. ర్యాలీ సంజయ్ కార్యాలయం, ఇంటి వైపుకు వెళ్లడానికి కారణం ఏంటని కృష్ణారెడ్డి ప్రశ్నించారు. ఎంపీ కార్యాలయం, ఇంటిపై నే దాడులకు ప్రణాళిక రచిస్తే పోలీస్, ఇంటలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుందన్నారు. ఘటనకు బాధ్యులైన ఎంఐఎం నేతలు, కార్యకర్తలు, ఇందులో ప్రమేయం ఉందని ఆరోపణలు వస్తున్న బి ఆర్ఎస్ నేతలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మాడ వెంకటరెడ్డి, నాయకులు బాస సత్యనారాయణ రావు, సాయిని మల్లేశం, గడ్డం నాగరాజు, రాపర్తి ప్రసాద్, బొంతల కళ్యాణ్, కటకం లోకేష్, ఊగిలే సుధాకర్ పటేల్,సిద్ధి సంపత్,ఎడమ సత్యనారాయణ రెడ్డి, పుప్పాల రఘు, దూలం కళ్యాణ్, బండారి గాయత్రి,బల్బీర్ సింగ్, లడ్డు ముందడ,వరాల జ్యోతి, మామిడి చైతన్య, రచ్చ శ్రీనివాస్, ఊరడి శివారెడ్డి, తూర్పాటి రాజు, ఉప్పరపల్లి శీను,, శ్రీ రాముల శ్రీ కాంత్,ఇసపెల్లి మహేష్, సంపత్ తణుకు సాయి తదితరులు పాల్గొన్నారు.

## 31 వార్డులో శ్రమదానం



మంచిర్యాల, అక్టోబర్ 1 (మనం న్యూస్)ః పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 31 వార్డులో కౌన్సిలర్ సురేష్ బద్వా ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛందంగా శ్రమదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని అన్ని ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తా ,చెదారాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారులు విమల, నజిరిన్, వార్డు ప్రెసిడెంట్ అహ్మద్, మహిళా ప్రెసిడెంట్ గుండా ధనలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు.

## బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్‌గా మార్చే విషయంలో సిఎం చొరవెందుకు..?

### టిజిబికెఎస్ లాభం కోసమేనా..?

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్

మంచిర్యాల, అక్టోబర్ 1 (మనం న్యూస్ ): బదిలీవర్కర్లను జనరల్ మజ్దూర్‌గా మార్చే విషయంలో సిఎం కెసిఆర్ చొరవతీసుకోవాల్సిన పరిస్థితి ఏమిటని..? సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటనలో ప్రశ్నించారు. ఈ విషయమై ప్రతి ఒక్క సింగరేణి కార్మికుడు ఆలోచించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. గతంలో కార్మికులందరికీ వచ్చిన పదోన్నతులు గాని, ఫాస్ట్రాక్ ట్రైనింగ్స్, పదవుల మార్పు ఎఐటియుసి ఆధ్వర్యంలో ఎన్నో చేసినట్లు, వాటికి రుజువులు ప్రస్తుతం ప్రతి కార్మికుడు అనుభవిస్తున్నట్లు తెలిపారు. నయాపైసా లాభంలేని బదిలీవర్కర్లను జనరల్ మజ్దూర్లుగా చేస్తున్న ఆర్డర్ చూస్తే, ఆ ఆర్డర్ కూడా ముఖ్యమంత్రి ఇప్పిస్తే, మరి లక్షల జీతాలు తీసుకునే అధికారులు, నాయకులెందుకో కార్మికవర్గం ఆలోచించుకోవాలని పేర్కొన్నారు. ఇది కేవలం బి ఆర్ ఎస్ అనుబంధ సంఘం టిజిబికెఎస్‌కు మాత్రమే లాభం చేకూర్చడానికి యాజ మాన్యం చేస్తున్న చీఫ్ ట్రిక్ గా భావించాల్సి వస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఘనంగా కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

కరీంనగర్, అక్టోబర్ 1 (మనం న్యూస్)ః కాంగ్రెస్ నాయకులు, మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం కరీంనగర్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మిత్ర మండలి సభ్యులు, అభిమానులు, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనాథాశ్రమాల్లో అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించి అభిమానాన్ని చాటుకున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించారు. నగరంలోని తెలంగాణ చౌరస్తా వద్ద నిర్వహించిన జన్మదిన వేడుకల సందర్భంగా ఈ సందర్భంగా 46 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సీతారాంపూర్ లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. సుమారు 50 మంది మిత్ర మండలి సభ్యులు, అభిమానులు రక్తదానం చేశారు. ముగ్గురు నిరుపేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం పది వేల రూపాయల చొప్పున మొత్తం ముప్పై వేల రూపాయలను మైత్రి ఛానల్ ఎండీ సుజన్ రావు, మిత్ర మండలి సభ్యులు అందించారు. అనంతరం నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనిలోని క్యాన్సర్ హాస్పిటల్లో మిత్ర మండలి సభ్యులు, అభిమానులు అల్పాహారం ఏర్పాటు చేశారు. భరోసా స్వచ్ఛంద సంస్థ, ఇంటర్ మిత్రుల ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గ్రేటర్ ఆధ్వర్యంలో నగరంలోని సివిల్ హాస్పిటల్ ఆవరణలోని



మాత శిశు ఆసుపత్రి వద్ద అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, శేఖర్, అగ్రిగోల్డ్ శ్రీనివాస్, నారా చందర్ , కెవిన్ కేర్ శీను, పిఎన్జి శ్రీనివాస్ , పోరండ్ల రాజు, సరీన్, డెటాల్ శీను, నెస్లే నాగరాజు, పరిమళ శీను పాల్గొన్నారు.




## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

మంచిర్యాల, అక్టోబర్ 1 (మనం న్యూస్)ః మంచిర్యాల పట్టణం రాజీవ్ నగర్ లోని తెలంగాణా ఆదర్శ పాఠశాల, తెలంగాణా ఆదర్శ కాలేజీలో ఎన్ఎస్ఎస్ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. కళాశాల, పాఠశాల ఆవరణలలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించి , రోడ్డును శుభ్రం చేశారు. రాజునగర్ లోని రోడ్ల కిరువైపులా ఉన్న చెత్తను అంత వేరువేసి అక్కడ ఉన్న ప్రజల అసౌకర్యాన్ని తొలగించారు. చెత్తను ఎవరు కూడా బయట పడి వేయకూడదు చెత్త వాళ్లకు వచ్చినప్పుడు వాళ్లకు అందజేయాలని, మున్సిపాలిటీ వాళ్ళు తీసుకెళ్తారని, చెత్తా చెదారం వల్ల జరిగె అనారోగ్యాల గురించి అక్కడి వారికి విద్యార్థులు వివరించారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుధాకర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.రజిని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నులపండుగగా శ్రీ గోవిందరాజస్వామి కళ్యాణం




వీణవంక-అక్టోబర్01 (మనం న్యూస్): మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో గల ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీ గోవిందరాజస్వామి కళ్యాణం కన్నులపండుగగా జరిగింది. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలేటి జ్యోతి సురేందర్‌రెడ్డి, ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మతల్లి గుడి పునర్నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి



ఇల్లందకుంట మనం న్యూస్ : గౌడకులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి గుడి పునర్నిర్మాణానికి సుమారు 27 లక్షల రూపాయలు వెచించి ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దివారం భూమి పూజ నిర్వహించారు. లక్ష రూపాయలు కరెంటు నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ప్రోసీడింగ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి దయవలన ఈ ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. తన వెంట ఎంపీపీ పావని వెంకటేష్,ఎంపీటీసీ దంసాని విజయకుమార్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి , గౌడకుల పెద్దలు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహా గణపతి శోభాయాత్ర



లక్షెట్టిపేట్, అక్టోబర్ 1 (మనం న్యూస్): వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని మహాలక్ష్మీ వాడలో ప్రతిష్ఠించిన మహా గణపతి నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుర వీధుల గుండా విఘ్నేశ్వరుని శోభాయాత్ర నిర్వహిస్తూ నిమజ్జనానికి తరలించారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విఘ్ననాథునికి మంగళ హారతులతో స్వాగతం పలికారు. శోభాయాత్ర సందర్భంగా భక్తులు కోలాటలతో నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. ప్రతి ఏటా మహాలక్ష్మీ వాడలో అతి పెద్ద వినాయకుని ప్రతిమ పెట్టి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. కాగా, భక్త జన కోటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు పలు ఏర్పాట్లు చేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు రక్షణ చర్యల ఏర్పాట్లు, పలు ముందస్తు ఏర్పాట్లు చేపట్టారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా అతి పెద్ద వినాయక విగ్రహం నిమజ్జన తరలింపులో శాఖ తరపున ఇబ్బందులు లేకుండా పలు చర్యలు చేపట్టారు. భక్తుల పూజలు, కోలాహలం మధ్య మహా గణపతి విగ్రహం గూడెం- రాయపట్నం గోదావరి బ్రిడ్జి వద్ద కు నిమజ్జనం కోసం తరలించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# మునిసిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి కార్యక్రమం

మెట్ పల్లి, అక్టోబర్ 1 (మనం న్యూస్): పట్టణంలోని అన్ని వార్డుల్లో ఆదివారం స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని స్కూళ్లు, బస్టాండ్‌లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పదో వార్డులోని బస్ స్టేషన్ లో పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బోయిన్పల్లి చంద్రశేఖర రావు, మేనేజర్ వెంకటలక్ష్మి, ఆర్వో ఉమా, ఏఈ అరుణ్ కుమార్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్‌పెక్టర్ గుగ్రం రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాదే పసుపు బోర్డు ప్రారంభించాలి

### నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించేందుకు ఎంపి అర్వింద్ కృషి చేయాలి

### సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి



మెట్ పల్లి అక్టోబర్ 1 ( మనం న్యూస్): పసుపు రైతులు దశాబ్దాలుగా ఎదురుచూస్తోన్న పసుపు బోర్డును ఏర్పాటు చేస్తామని ప్రధాని మోడీ ప్రకటించడం ఆహ్వానించదగ్గదే అయినప్పటికీ, ఈ ఏడాది లోపే దాన్ని ప్రారంభించాలని సింగిల్ విండో మాజీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో పసుపు బోర్డు పేరిటనే బిజెపి నిజామాబాద్ పార్లమెంటు స్థానాన్ని గెలుచుకుందన్నారు. ఎన్నికలు జరిగి ఐదేళ్లు కావస్తున్న తరుణంలో కేంద్రం పసుపు బోర్డు ఏర్పాటుకు పచ్చ జెండా ఊపిందని, ఈ ఏడాది లోపే పసుపు బోర్డును ప్రారంభిస్తేనే రైతుల్లో నమ్మకాన్ని చూరగొంటారన్నారు. 2023 చివరి వరకు బోర్డును ఏర్పాటు చేస్తేనే రైతులు నమ్మే పరిస్థితి ఉంటుందని, లేని పక్షంలో మరోసారి మోసానికి పాల్పడుతారన్న అనుమానాలు వ్యక్తమవుతాయని వ్యాఖ్యానించారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని కూడా తెరిపించి, చెరకు రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా ఎంపి అర్వింద్ కృషి చేయాలని మహేందర్ రెడ్డి సూచించారు.

# తెలంగాణా గ్రామీణ బ్యాంకులో చోరీకి విఫలయత్నం

మంచిర్యాల, అక్టోబర్ 1 ( మనం న్యూస్ ): బెల్లంపల్లి సమీపంలోని నెన్నెల గ్రామంలోని తెలంగాణా గ్రామీణ బ్యాంకులో దొంగలు చోరీకి విఫలయత్నం చేశారు. శనివారం అర్ధ రాత్రి సమయంలో దొంగలు చోరీకి యత్నించినట్లు తెలిసింది. దొంగతనానికి ప్రయత్నిస్తోన్న సమయంలో సైరన్ మోగడంతో దొంగలు పరారయ్యారు. ఈ బ్యాంకులో దొంగతనానికి ప్రయత్నించడం ఇది రెండవసారి అని స్థానికులు తెలిపారు. మారు మూల ప్రాంతంలో ఉండి అక్కడి రైతులకు,సామాన్య ప్రజలకు సేవలు అందిస్తున్న ఈ బ్యాంకులో దొంగ తనాల విషయం అక్కడి స్థానికులను భయందోళనకు గురిచేస్తోంది. దొంగల బెడదను తొలగించాలని స్థానికులు పోలీస్ ఉన్నతాధికారులు కోరుతున్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయసమ్మేళనం



వీణవంక-అక్టోబర్ 01(మనం న్యూస్): మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయసమ్మే ళనం నిర్వహించారు. వారు ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకొని ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారితో చదువుకొని అకాలమరణం పొందిన తోటి స్నేహితులకు ఒక్క నిమిషం మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యాసాగర్,కుమారస్వామి, రాయమల్లు, సాంబయ్య, కట్ట రవీంద్రచారి, పూర్వ విద్యార్థులు దుర్గాప్రసాద్, స్వామి, సంపత్‌కుమార్, రమేష్, సతీష్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ముట్టడికి తరలిన గ్రామపంచాయతీ కార్మికులు



జమ్మికుంట రూరల్, అక్టోబర్ 1 (మనం న్యూస్): తాము ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం జమ్మికుంట మండలం మడిపల్లి, అంకుషాపూర్ గ్రామపంచాయతీ కార్మికులు ఆదివారం కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి, వాహనాల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చే వరకు పోరాటం ఆగదని తెలిపారు.

## ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### మడిపెల్లి సర్పంచ్ పరుశరాములు



జమ్మికుంట రూరల్, అక్టోబర్ 1 (మనం న్యూస్): గ్రామంలోని ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మడిపల్లి గ్రామ సర్పంచ్ మూగల పరుశ రాములు అన్నారు. స్వచ్ఛతాహి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 10 గంటలకు ఒక గంట పాటు శ్రమదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజలు శ్రమదానం చేసి రోడ్లు, మురికి కాలువలను శుభ్రం చేశారు. అనంతరం పరుశరాములు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం సామాజిక బాధ్యతగా భావించి, ప్రతి ఒక్కరు శ్రమదానంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కారోబార్ ముత్యాల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు



నస్పూర్, అక్టోబర్ 1 (మనం న్యూస్): సింగరేణిలో కార్మిక సంఘాలను నిర్వీర్యం చేయడానికి టిజిబికెఎస్, రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నాయని ఏఐటీయుసీ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సింగరేణిలో రాజకీయ జోక్యంతో ఇప్పటికే సంస్థ మనుగడ కష్టంగా ఉందని ఇప్పుడు ఇంక పరిస్థితి దారుణంగా ఉంటుందని తెలిపారు. సంస్థలో కార్మికులకు ఇచ్చే జనరల్ మజ్దూర్ లేబర్లకు ముఖ్యమంత్రికి ఏమీ సంబంధమని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఆరు కొత్త గనులు, సొంతింటి పథకం, పేర్ల మార్పు, డిపెండెట్ల వయసు పెంపు, సింగరేణి ఆసుపత్రులను ఆధునీకరించడం లాంటి వాటిపై టిజిబికెఎస్ మాట్లాడడం లేదన్నారు. మంత్రి కెటిఆర్ వీటిపైన స్పందించాలన్నారు. సింగరేణి సంస్థకు ఇబ్బంది ఉంటే ఎన్నికల వాయిదాకు కోర్టుకు పోవాలి కాని ప్రభుత్వం కోసం ఈ అరాటం ఎందుకన్నారు. యాజమాన్యం కోడ్ ఆఫ్ డిప్లేను రద్దు చేస్తే ఎన్నికలు పెట్టమని ఏఐటీయుసీ అడగదన్నారు. 30న ఓటర్ లిస్ట్ ఇవ్వాలనే ఆదేశాలను పట్టించుకోకపోవడంపై కోర్టుకు వెళ్తామని తెలిపారు. కార్మికుల వద్ద ఎన్నికలు నిర్వహించాలంటూ పలికే కొన్ని కార్మిక సంఘాలు ఆర్ఎల్సి ముందు జరిగే సమావేశంలో ఎందుకు పాల్గొనడం లేదో కార్మికులు గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక లీడర్లు సమ్మయ్య, వీరభద్రయ్య, మల్లేష్, రాంచందర్, లచ్చన్న, లక్ష్మణ్, మురళీచౌదరి, నవీన్ రెడ్డి, అఫ్రోజ్ ఖాన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోల్ ఇండియా బొగ్గు గని కార్మికలకు

# సెప్టెంబర్ నెల జీతాలు నిలిపి వేత

### జబల్పూర్ కోర్ట్ ఉత్తర్వుల ప్రస్తావన


### సింగరేణి కార్మికులకు ఇదే పరిస్థితా ..?



మంచిర్యాల, అక్టోబర్ 1 (మనం న్యూస్): దేశ వ్యాప్తంగా బొగ్గు గని కార్మికుల సెప్టెంబర్ నెల జీతాల ఈ నెల 3న చెల్లింపులు నిలిపి వేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో కోల్ ఇండియా, సింగరేణి పరిధిలో దాదాపు 3 లక్షలమంది వేతనాలు ఆగిపోనున్నాయి. ఇది బొగ్గు గని కార్మికులకు చెడు వార్తే. దీనికి సంబందించి కోల్ ఇండియా జనరల్ మేనేజర్ గౌతమ్ బెనర్జీ ఆదివారం ఆదేశాలు జారీ చేసారు . అయితే ఈ సూచన అక్కడి కార్మికులకే వర్తిస్తుందా..? సింగరేణి కార్మికుల వరకు కూడా వర్తింప చేస్తారా రేపటి లోగ తేలిపోనుంది. బొగ్గుగని కార్మికుల వేతనాల 11 వ వేతన ఒప్పందం డి.పి.ఈ మార్గదర్శకాలకు భిన్నంగా ఒప్పందం జరిగిందని కోల్ ఇండియా అధికారుల సంఘం తప్పుపట్టి, జబల్పూర్ హై కోర్ట్ లో కేసు వేసి అడ్డుకునే ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే. దీన్ని నిరసిస్తూ జాతీయ సంఘాలైన సిఐటియు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, బిఎంఎస్, హెచ్ఎంఎస్, లు ఏకమై దేశ వ్యాప్త బొగ్గు గనుల్లో అక్టోబర్ 5,6,7 తేదీల్లో మూడు రోజుల సమ్మెను జాతీయ సంఘాలు వాయదా వేసుకున్నాయి. బొగ్గు గని కార్మికుల 11 వ వేతన ఒప్పందం కు సంబంధించి భారత ప్రభుత్వం నుండి అనుమతి పొందేందుకు తాను అన్ని విధాలా కృషి చేస్తానని, యాజమాన్యం కూడా హైకోర్టులో తమ వైఖరిని గట్టిగానే తెలియజేస్తామని సిఐఎల్ చైర్మన్ పిఎం ప్రసాద్ హామీ ఇవ్వడం, కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పడంతో, అన్ని జాతీయ కార్మిక సంఘాలు అక్టోబర్ 5, 6, 7 తేదీల్లో మూడు రోజుల సమ్మె వాయిదాను వేసుకున్నాయి. ఈ లోగా సీఐఎల్ యాజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకోలేకపోతే అక్టోబర్ 12 నుంచి మూడు రోజుల పాటు సమ్మె తప్పదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ, రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాజారెడ్డి, మంద నరసింహారావు హెచ్చరించారు కూడా. ఇదిలా ఉంటే తాజా గా కోల్ ఇండియా జి.ఎం. సర్క్యులర్ బొగ్గు గని కార్మికలకు సెప్టెంబర్ నెల జీతాలు నిలిపి వేత అంశం పుండు మీద కారం చల్లినట్లు గా ఉందని విశ్లేషకుల భావన. ఈ సర్క్యులర్ సమాచారం అన్ని అనుబంధ కంపెనీల మేనేజర్ లకు మెయిల్ ద్వారా పంపించినట్లు సమాచారం. కోల్ ఇండియా జిఎం జారీ చేసిన ఉత్తర్వులో ఈ ఏడాది ఆగస్ట్ 29 నాటి జబల్పూర్ హై కోర్ట్ ఉత్తర్వును ప్రస్తావించినట్లు తెలిసింది. అక్టోబర్ 2023 లో ఉద్యోగులకు చెల్లించవలసిన జీతాలు చెల్లించ కూడదని, పే స్లిప్ కూడా సిద్ధం చేయకూడదని, ప్రింట్ చేయకూడదని కోల్ ఇండియా హెడ్ క్వార్టర్ నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ ఉత్తర్వులు అమల్లో ఉంటాయని అందులో పేర్కొన్నారు.

**ఇది చాల దుర్మార్గమైన చర్య**

మంద నరసింహారావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్య దర్శి 11 వ వేతన ఒప్పందం అధికారికంగా అయినప్పటికీ వేతనాలు నిలిపివేస్తున్నట్లు సర్క్యులర్ జారీ చేయడం చాల దుర్మార్గమైన చర్య. కోల్ ఇండియా యాజమాన్యం కానీ, ప్రభుత్వం గానీ కావాలని బొగ్గు గని కార్మికులను ఇబ్బందులకు గురి చేయడానికి ఈ విధంగా చేస్తున్నాయి. ఇది కనుక ఇంప్లిమెంట్ చేసి సెప్టెంబర్ నెల వెతనాలు ఈ నెల 3 వ తేదీన చెల్లించక పోతే బొగ్గు గని కార్మికులు కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదు. సింగరేణి దీన్ని అమలు చేయకూడదు. ఇదే వ్యవహారం సింగరేణిలో జరిగితే తర్వాత జరిగే పరిణామాలకు యాజమాన్యమే బాధ్యత వహించాల్సి వస్తుంది.



## శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన యుప్‌టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి దంపతులు

ఇల్లందకుంట మనం న్యూస్: అపరభద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లంద కుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆ లయంలో యూప్‌టీవి అధి నేత పాడి ఉదయ్‌నందన్ రెడ్డి దంపతులు ప్రత్యేక పూ జలు నిర్వహించారు. వారిని ఆలయ అర్చకులు ఆశీర్వ దించి శాలువాలతో సత్కరిం చి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భం గా యూప్‌టీవి అధినేత మా ట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తనవంతు సహాయం ఎల్లప్పుడుఉం టుందని,టేకుర్తి మోడల్‌స్కూల్ ,కస్తూర్బా పాఠశాలల్లో 75 ఇంచుల డిజిటల్ టీవిలు ఏర్పాటు చేస్తానని, తనట్యుటోరియల్ విద్యాసంస్థ ద్వారా ఐఐటి,నీట్,ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు మెంటల్ ఎబిలిటి ఇంగ్లీష్ ,జనరల్ సైన్స్ నాణ్యమైన విద్యను అందిస్తామని తెలిపారు. దసరాపండుగ రోజు డిజిటల్ బోర్డుల ద్వారా ఐఐటి, నీట్ తరగతులు ప్రారంభిస్తామన్నారు. ముందు నుండి ఐఐటిపై ,ఎంసెట్‌పై గ్రిప్ ఉండటం వల్ల విద్యార్థులు కాంపిటిషన్ పరీక్షల్లో రాణిస్తారని అన్నారు. దేవస్థానానికి కావల్సిన ఏర్పాట్లు చేస్తానని తెలిపారు. తన వెంట గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత సురేందర్‌రెడ్డి, బీసీ సంఘం మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్, చదువు సాయిరెడ్డి, వీణవంక మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## వాగేశ్వరి కళాశాలలో స్వచ్ఛతాహి కార్యక్రమం



తిమ్మాపూర్, అక్టోబర్ 1 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం జాతీయ సేవా పథకంఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలల జనరల్ సెక్రెటరి డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు కళాశాల ఆవరణలోని రోడ్లు, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచినట్లు తెలిపారు. ప్రధాన రహదారికి ఇరువైపుల ఉన్న పనికిరాని ప్లాస్టిక్‌ను సేకరించి మున్సిపాలిటి సిబ్బందికి అంద జేసినట్లు చెప్పారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, ఎన్.ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, వాలంటీర్లతో కలిసి కళాశాల పరిసరాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రెటరి డాక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సిహెచ్. ప్రకాశ్ రెడ్డి, వి.వినోద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్. సాయినాథ్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలన గంగాజమున తహజీబ్‌ను తలపిస్తోంది

### హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

### మజీద్‌ల అభివృద్ధి నిధుల ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేసిన మంత్రులు



నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (మనం న్యూస్)ః రాష్ట్రంలో కేసిఆర్ పాలన గంగా జుమనా తహెజిబ్ ను తలపిస్తోందని హోం శాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలం లక్కోర గ్రామం నియోజకవర్గ ముస్లీమ్ మైనారిటీ మజీద్‌ల అభివృద్ధి కొరకు 3 కోట్ల రూపాయల నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీలను రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీతో కలిసి రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూదేశంలోనే నెంబర్ వన్ సెక్యులర్ లీడర్ కేసిఆర్ అన్నారు. ముస్లిం అభివృద్ధి కోసం గతంలో ఏ నాయకుడు కూడా కేసిఆర్ లాగా ఆలోచన చేయలేదన్నారు. ముస్లిం బిడ్డకు రాష్ట్ర తొలి డిప్యూటీ సీఎం, రెండో సారి హోం శాఖ మంత్రి పదవులను ఇచ్చి యావత్ తెలంగాణ ముస్లిం మైనార్టీ ప్రజలను గౌరవించారని అన్నారు. కేసిఆర్ వచ్చిన తర్వాతే ముస్లింల అభివృద్ధి జరుగుతోందన్నారు. హింసకు తావు లేకుండా. గాంధేయ మార్గంలో రాష్ట్రాన్ని సాధించి, సాధించిన రాష్ట్రాన్ని ఆనతి కాలంలోనే నెంబర్ వన్ చేసిన వ్యక్తి కేసిఆర్ ని కొనియాడారు. బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చూస్తుంటే సంతోషం కలుగుతోందని,ప్రశాంత్ రెడ్డి సాబ్ కు మద్దతుగా ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన మైనార్టీ సోదరులను చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. కేసిఆర్ అతి దగ్గరగా ఆయన మదిలో ఉండే వ్యక్తి ప్రశాంత్ రెడ్డి అని, ప్రశాంత్ రెడ్డి లాంటి మంచి మనసున్న నాయకుడు ఉండటం బాల్కొండ నియోజకవర్గ ప్రజల అదృష్టమన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే గొప్ప నాయకుడు ప్రశాంత్ రెడ్డి అని కొనియాడారు. మంత్రి తండ్రి దివంగత సురేందర్ రెడ్డి తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా మంత్రి ప్రశాంత్ రెడ్డి పనిచేస్తున్నారని ప్రశంసించారు. అభివృద్ధి చేసే ప్రశాంత్ రెడ్డి కి మైనార్టీలు మద్దతుగా నిలవాలని,రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం పిల్లలు విద్యలో ప్రపంచంతో పోటీ పడాలనేది కేసిఆర్ ఆకాంక్ష అని,ముస్లిం పిల్లలు కూడా డాక్టర్లు,ఇంజనీర్లు,పైలెట్లు,సైంటిస్టులు మేదావులు ఎందుకు కాకూడదనే ఉద్దేశ్యంతో రెసిడెన్షియల్ పాఠశాలలు నెలకొల్పారని అన్నారు. 204 గురుకుల పాఠశాలలో ఒక్కో విద్యార్థి 1.25లక్షలు ఖర్చు చేస్తున్నారని అన్నారు. బాల్కొండ, భీంగల్ లో మైనార్టీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని వివరించారు. శాదిముబారక్ ద్వారా 2లక్షల మందికి 240 కోట్లు వెచ్చించారని అన్నారు. ఒక్క బాల్కొండ నియోజకవర్గంలోనే 200 కోట్లు పెన్షన్ల కింద లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. కేసిఆర్ కిట్ మానవీయ కోణంలో ప్రవేశ పెట్టీ మహిళల పట్ల శ్రద్ధ కనబరిచారని వివరించారు. గతంలో మైనార్టీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూశారని, ఏ నాడు మైనార్టీల అభివృద్ధి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేసిఆర్ వచ్చిన తర్వాత మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపారని,మైనార్టీల అభివృద్ధి కోసం కేసిఆర్ సర్కార్ విశేష కృషి చేస్తోందన్నారు. మైనార్టీ ను గుండెలో పెట్టుకొని కాపాడుకునే కేసిఆర్ కు ముస్లిం మైనార్టీలు ఎల్లప్పుడూ మద్దతుగా నిలవాలని కోరారు. రాజ్యసభ సభ్యులు కె.ఆర్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ కేసిఆర్ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్ద పీట వేస్తున్నారన్నారు. కేసిఆర్ ఎప్పుడూ మైనార్టీలకు మద్దతుగా నిలుస్తున్నారని,అభివృద్ధి వైపు నిలిచే కేసిఆర్ కి,ప్రశాంత్ రెడ్డి కి ముస్లిం సమాజం మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ డా. మధు శేఖర్,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్,పలువురు ముస్లిం మత పెద్దలు,రైతు నాయకుడు కోటపాటి నర్సింహ నాయుడు,ఆర్డీవో వినోద్,ఎసిపి జగదీష్ చందర్,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టును పరిశీలించిన కలెక్టర్, సిపి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (మనం న్యూస్)ః రాబోయే సాధారణ ఎన్నికలను దృష్ట్యా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఆదివారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ అంతర్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన రెంజల్ మండలం లోని కందకుర్తి చెక్ పోస్టును సందర్శించి క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం పరిశీలించి, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్రివేణి సంగమమైన కందకుర్తి బ్రిడ్జిని పరిశీలించారు. ఈ మార్గం గుండా ఎక్కువగా రవాణా జరిగే వస్తువులు, సామాగ్రి గురించి ఆరా తీశారు. అంతకుముందు అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాలోకి చేర్చబడిన నవీపేట మండలంలోని అభంగపట్నం పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్, సీ.పీ సందర్శించారు. 2018 ఎన్నికల సమయంలో అవాంఛనీయ ఘటన చోటుచేసుకోగా, ప్రస్తుతం స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితి గురించి గ్రామస్తులను వాకబు చేశారు. సాధారణ పరిస్థితులు కొనసాగుతున్నాయని, ఎలాంటి ఆందోళనకర అంశాలేమి లేవని స్థానికులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కందకుర్తి ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ వద్ద కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా వ్యాప్తంగా నాలుగు సరిహద్దు ప్రాంతాల్లో అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా అవసరమైన ప్రాంతాల్లో అంతర్ జిల్లా చెక్ పోస్టులను నెలకొల్పి విస్తృతస్థాయిలో నిరంతరంగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ, ఫారెస్ట్, వాణిజ్య పన్నులు తదితర శాఖల అధికారులు, సిబ్బంది ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ ల వద్ద ఉమ్మడిగా తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో భాగంగానే నిజామాబాద్ – నాందేడ్ జిల్లాలకు సరిహద్దు ప్రాంతంగా ఉన్న కందకుర్తి వద్ద ఎన్నికల సందర్భంగా ప్రత్యేక చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ముందస్తుగానే ఏర్పాట్లను చేపడుతున్నామని, ఎన్నికల షెడ్యూల్ జారీ అయిన మీదట సరిహద్దు ప్రాంతాల్లో అనునిత్యం 24 గంటల పాటు నిరంతరంగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఎన్నికలను ప్రభావితం చేసేలా పొరుగు రాష్ట్రాల నుండి ఎలాంటి నిషేధిత పదార్థాలు, అక్రమ మద్యం, నగదు వంటివి జిల్లాలోకి తీసుకురాకుండా చెక్ పోస్టుల ద్వారా కట్టడి చేస్తామన్నారు. కాగా సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సైతం సందర్శించి ప్రస్తుతం స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు జిల్లా యంత్రాంగం చేపడుతోందని, ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని కోరారు.



## ఆనందోత్సాహాల మధ్య పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మందమర్రి, అక్టోబర్ 1 (మనం న్యూస్)ః గత 45 ఏళ్లుగా సింగరేణి పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆ పాఠశాల మైదానంలో ఆదివారం ఆనందోత్సహాల మధ్య జరిగింది. ఈ సందర్భంగా స్థానికంగా ఉంటున్న వారే కాకుండా, విదేశాల్లో ఉంటోన్న పూర్వ విద్యార్థులు కలిసి దాదాపు రెండు వేల మందికి పైగా ఈ సమ్మేళనానికి హాజరై, బాల్య మిత్రులతో కలిసి సంతోషంగా గడిపారు. చిన్ననాటి మధుర స్మృతులను నెమరువేసుకుంటూ, ఒకరికొకరు క్షేమ సమాచారాలను తెలుసుకుంటూ ఆత్మీయంగా మెదిలారు. తాము విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు నెలవైన పాఠశాలలో కలియతిరుగుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు.



మనం
నిజామాబాద్
కామారెడ్డి

### ఎస్టీ సబ్ ప్లాన్‌కు రూ.90 వేల కోట్లు కేటాయించిన

# ఏకైక రాష్ట్రం తెలంగాణ

**- గిరిజన రిజర్వేషన్ల పెంపుతో విద్య ఉపాధిలో అనేక అవకాశాలు**

**- తండాలను గ్రామ పంచాయతీలుగా చేసి చరిత్ర సృష్టించిన కెసిఆర్**

**: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (మనం న్యూస్): ఎస్టీ సబ్ ప్లాన్ కింద 90 వేల కోట్ల రూపాయాలు కేటాయించిన ఎకైక రాష్ట్రం తెలంగాణ అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం ద్వారా గిరిజన బిడ్డలకు విద్యా, ఉపాధిలో అదనపు అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. నిజామాబాద్‌లో ఏర్పాటు చేయనున్న బంజారా భవన నిర్మాణ పనులను కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజనుల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, 2014లోనే అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని చెప్పారు. అయినా కూడా తెలంగాణ గిరిజనుల రిజర్వేషన్లను ఎందుకు పెంచలేదన్నది ప్రధాని నరేంద్ర మోడీ చెప్పాలని డిమాండ్ చేశారు. 8 ఏళ్లు వేచిచూసి ఇక ఏడాదిన్నర క్రితం రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లను 10 శాతానికి పెంచిందని స్పష్టం చేశారు. తద్వారా గిరిజనులకు విద్యలో, ఉపాధిలో ప్రయోజనం కలుగుతోందని అన్నారు. రిజర్వేషన్ పెంచిన తర్వాత దాదాపు 3985 మంది గిరిజన బిడ్డలకు అదనంగా ఇంజనీరింగ్ సీట్లు వచ్చాయని, 195 మందికి మెడికల్ కాలేజీల్లో అదనంగా సీట్లు లభించాయని వివరించారు. సమాజానికి మంచి జరగాలన్న ఉద్ధేశంతోనే సీఎం కేసీఆర్ రిజర్వేషన్లను పెంచారని, రాజకీయం కోసం కాదన్నది ఈ లెక్కలు నిరూపిస్తున్నాయని స్పష్టం చేశారు. నిర్ణయం వల్ల గిరిజనుల తరతరాల్లో మార్పు వస్తుందన్నారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఎస్టీ సబ్ ప్లాన్ కు కేటాయించే నిధులను గత ప్రభుత్వాలు ఇతర అవసరాల కోసం మళ్లించేవని, కానీ 10 పదేళ్లలో ఎస్టీ సబ్ ప్లాన్ కు రూ. 90 వేల కోట్లు కేటాయించిన ఎకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. పోడుపట్టాలు, రైతు బంధు, రైతు బీమా, ఫీజు రియింబర్స్ మెంట్ వంటి అనేక ప్రయోజనాలు గిరిజనులకు లభిస్తున్నాయన్నారు. 178 మోడల్ పాఠశాలలను నిర్మించామని, అన్నింటికీ జూనియర్ కాలేజీలుగా విస్తరిస్తున్నామని చెప్పారు. 60 ఏళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ 90 పాఠశాలలను ఏర్పాటు చేస్తే 9 ఏళ్లుగా పరిపాలిస్తున్న బీఆర్ఎస్ పార్టీ190 పాఠశాలలను ఏర్పాటు చేసిందని తెలిపారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా ప్రతీ జిల్లా కేంద్రంలో హాస్టల్ తో కూడిన డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేసిన ఎకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. సమ్మక్క సారక్క మేడారం జాతరకు ఇప్పటి వరకు రూ. 400 కోట్లు ఇచ్చామని, ప్రతీ తండాకు రోడ్డు వేశామన్నారు. 3200పైగా తండాలను గ్రామ పంచాయతీ హోదా కల్పించిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. బంజారాల కోసం సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎన్నో పనులు చేసిందని, ఎన్ని పనులు చేసినా కూడా రాష్ట్రంలో 10 లక్షల మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి వచ్చిందంటే అది కేవలం గిరిపత్రుల వల్లనే వచ్చిందని తాను ఎప్పడూ చెబుతుంటానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ వరంగల్ ప్రాంతంలో ఓ తండాలో నిద్రించిన క్రమంలో అక్కడే ఇళ్లు దగ్ధమయ్యి బిడ్డ పెళ్లి కోసం దాచుకున్న డబ్బు పోవడంతో వారు సీఎం కేసీఆర్ ను ఆశ్రయించి రూ. 50 వేలు ఇస్తే బిడ్డ పెళ్లి చేస్తామని వారు అన్నారని, ఆ మాట గుర్తుంచుకున్న సీఎం కేసీఆర్ తెలంగాణ వచ్చిన తర్వాత కళ్యాణ లక్ష్మి పథకాన్ని అమలు చేశారని వివరించారు.

## : పేదరికమే కొలమానంగా సంక్షేమ ఫలాలు :

పేదరికమే కొలమానంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తోందని, ఏ కులంలో అయినా పేదవారు ఉంటే వారికి ప్రభుత్వం అండగా నిలబడుతూ పనిచేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. నిజామాబాద్ లో జరిగిన బిగాల కృష్ణమూర్తి ఆర్యవైశ్య భవన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పాల్గొని మాట్లాడుతూ.... పేద ఆర్యవైశ్య కుటుంబాలకు చెందిన ఇళ్లలో ఆడబిడ్డ పెళ్లి జరిగితే గతంలో ఏ ప్రభుత్వమైనా చేదోడు వాదోడుగా నిలబడిందా అన్న విషయాన్ని ఆలోచించాలని కోరారు. పూర్వకాలం నుంచి వైశ్యలు పది మందికి అన్నంపెట్టేవాళ్లన్న పేరు ఉందన్నారు. ఆర్యవైశ్యులకు రాజకీయ ప్రాతినిధ్యం కూడా తమ పార్టీ కల్పిస్తోందని, నామినేటెడ్ పోస్టుల్లోనూ అవకాశం కల్పించామని, భవిష్యత్తలో మరిన్ని అవకాశాలు వస్తాయని భరోసా ఇచ్చారు. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1.5 కోట్లను ఇచ్చిందని గుర్తు చేశారు. స్థానికంగా యువతకు ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్ధేశంతో నిజామాబాద్ లో ఇటీవల ఐటీ హబ్ ను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో మరిన్ని సాఫ్ట్ వేర్ కంపెనీలు వస్తాయని చెప్పారు. మరొక కంపెనీ కూడా పరిశ్రమను స్థాపించడానికి ముందుకొచ్చిందని, 260 సీట్లు తీసుకుంటామని ఆ కంపెనీ వర్గాలు అంటున్నాయని వెల్లడించారు. గణేష్ గుప్తాకు అండగా నిలబడాలని ఆర్యవైశ్యులకు పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఆయనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.





# స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత: ధర్మానాయక్

నిజామాబాద్, ప్రతినిధి అక్టోబర్ 01(మనం న్యూస్): స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ నిజామాబాద్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ అన్నారు. ఆదివారం 'ఏక్ తారిఖ్ – ఏక్ ఘంటా ఏక్ సాత్' స్వచ్ఛత హి సేవలో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ ఆఫీస్, గిరిరాజ్ ప్రభుత్వ కాలేజ్ ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి యూనిట్ల ఆధ్వర్యంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సమీపంలోని దుబ్బా ఏరియాలో శ్రమదానం చేపట్టారు. ఈ సందర్భంగా ధర్మ నాయక్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా ఒక గొప్ప కార్యక్రమం అని గాంధీజి కలలుగన్న స్వచ్ఛమైన భారత దేశం నిర్మాణంలో స్వచ్ఛతా మాసోత్సవాలు ముఖ్య భూమికను పోషిస్తున్నాయన్నారు. దేశం మొత్తం ఈ స్వచ్ఛతాహి మాసోత్సవాలు నిర్వహిస్తుందని పేర్కొన్నారు. మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో అదే విధంగా ప్రతి ఒక్కరూ విధిగా మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం సామాజిక బాధ్యతగా






గుర్తుంచుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. చెత్తలేని భారతదేశం నిర్మించాలన్నారు. ప్రతీ విద్యార్థి గ్రామ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఎం.కుమార్ స్వామి, డాక్టర్ ఎం.సునీత, డాక్టర్ బి.సుమలత, డాక్టర్ పి.రవిరాజ్, డాక్టర్ సతీష్ కుమార్, డాక్టర్ అంబర్ సింగ్, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.ప్రభాకర్, ఎన్ సిసి కెప్టెన్ డాక్టర్ బాబురావు, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సిసి వాలింటర్ లు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఎఫ్ పిఏ ఎం.ఏ.రషీద్, సిబ్బంది బాలయ్య, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా సేవ్ లైఫ్ ఫౌండేషన్

ఆర్మూర్, అక్టోబర్ 1 (మనం న్యూస్): సహాయ సహకారాలతో మానవ సేవే మాధవసేవ అనే మాటకు కార్య రూపం దాలుస్తూ, ఎవరికి ఏ సహాయం వచ్చిన తన వంతు సహాయ సహకారాలతో ముందుండే సేవ్ లైఫ్ ఫౌండేషన్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకుంది. దానికి నిదర్శనం ఆర్మూర్



పట్టణానికి చెందిన బచేవాళ్ల రాజేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సేవ్ లైఫ్ ఫౌండేషన్ సభ్యులు ప్రభాస్, ఆయన బృందం వారి ఇంటికి వెళ్లి బియ్యం నెలకు సరిపడా వంట సామాగ్రి కొంత నగదును అందించి సేవాభావాన్ని చాటుకుంది. వారి ఆర్థిక పరిస్థితిని గుర్తించి సహాయం అందించిన సేవ్ లైఫ్ ఫౌండేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.